


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 28, డిసెంబర్, 2025





దిద్దుబాటు చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులు

# సీలింగ్ భూమిని ఇతరులకు బదలాయింపు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : సీలింగ్ భూమికి రెక్కలు ద్వారం తెరిచారు రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ భూమిని, సీలింగు, పోరంబోకు ఇలా అనేక రకాలైన ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవెన్యూ అధికారులు ఇతరులకు భూబాధలాయింపు జరిగినట్లు మండలంలో చర్చి నియాసం అయింది. విషయం బయటకు పొక్కటంతో రెవిన్యూ అధికారుల దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని చింతగూడెం రెవెన్యూ గ్రామంలో 71 /4 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ సుమారు 3ఎకరాల 30 కుంటల రెవిన్యూ గుర్తించింది. 2023లో ప్రభుత్వం రెవిన్యూ ద్వారా సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి ఎవరు ఆక్రమించరాదు అని బోర్డు ఏర్పాటు చేసింది.

2వ పేజీలో...



ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే

# ఖర్చు చేస్తున్నాం




డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- 12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- 8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- నేలకొండపల్లి మండలం అనంత సాగర్‌లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్‌ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, డిసెంబర్ 27 : ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్‌లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

2వ పేజీలో...

## ప్రకృతి సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టడం దుర్మార్గం




3లో

## వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రూ. 45 కోట్లతో సమీకృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన



11లో







# ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష...ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ

వివరాలు 2లో..

- 252 జీవోను సవరించాలి
- రెండు కార్డుల విధానం దేనికి..???
- జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు అవసరమా
- జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా
- మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని
- పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా
- అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి
- ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..

# సీలింగ్ భూమిని ఇతరులకు బదలాయింపు

మొదటి పేజీ తరువాయి


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR:: PENUBALLI MANDAL



కానీ ఆభూమి పై కన్నేసిన కొందరు ఛేజిక్కించుకునేదుకు పావులు కదిపారు. సమయం కోసం చూసి కొందరు ఉద్యోగులు అధికారులను తప్పు దోవప్పటించి భూ బదలాయింపుకి శ్రీ కారం చుట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలి అంటే జిపిఓ, ఆర్ ఐ రికార్డు సిద్ధం చేయాలి. తదుపరి యుడిసి, డిటి పరిశీలన తరువాత తహసీల్దార్ డిజిటల్ సంతకం పెట్టాలి. కానీ నిబంధనలు పక్కన పెట్టి నేరుగా తహసీల్దార్ డిజిటల్ సంతకం పెట్టారు. అయితే ఈలోపు భూ బదలాయింపు చేసుకున్న యజమాని అట్టి ప్రభుత్వ భూమి లో పంట సాగుకు యత్నించటం తో స్థానిక పెద్దలు గమనించి పెనుబల్లి తహసీల్దార్ కు పిర్యాదు చేయటంతో విషయం బహిర్గతమయ్యింది. గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కనే ఉన్న ఈ భూమి కోట్ల ఖరీదు పలుకుతుండడంతో మండలం లో తీవ్ర చర్చనీయంసం అయింది. తహసీల్దార్ శ్రీ నివాస్ యాదవ్ వివరణ కోరగా జిల్లా అధికారులు డి యస్ లు పెండింగ్ లేకుండా చూడాలి అని ఆదేశాలు ఇచ్చారని తొందరలో పొరపాటు జరిగిందని తప్పు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టి భూ బదలాయింపు రద్దు కి కలెక్టర్ కి లెటర్ పెట్టినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

# ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?








మొదటి పేజీ తరువాయి



శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యుజే-టీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయులను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు.

## అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం...

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టియుడబ్ల్యుజే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్‌గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, , టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా కమిటీ, కార్యవర్గసభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం











మొదటి పేజీ తరువాయి

గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు.13 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తు న్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరపున ఆర్టీసీ సంస్థకు 8 వేల 600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలని లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి మౌళిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి కోసం విద్యుత్ శాఖ తరపున చాలా వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని, వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా పున:రుద్ధరిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సుపరిపాలన అందించే దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాధ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 28, డిసెంబర్, 2025

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు....





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని ఓలీవ టెంపుల్ చర్చిలో శనివారం క్రిస్మస్ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, తహశీల్దార్ కార్యాలయ గిర్దావర్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిపై ప్రభువు కృప చల్లగా ఉండాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు కేక్ కట్ చేసి ప్రభుత్వం ద్వారా ప్రేమ విందు వేడుకకు సరఫరా చేసిన రూ 32 వేలను పాస్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోక్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పాస్టర్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి పాటుపడాలి

### ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండలంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని, రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో అత్యధిక స్థానాలను గెలిపించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం స్థాయి అభినందన సభ నిర్వహించారు. మండల పరిధిలోని రోళ్లగడ్డ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిచిన భుక్య మంగమ్మ, శ్రీను, ఉపసర్పంచ్ లు ప్రేమ్ సాగర్, తాటిపాపారావు, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి



**గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)-** గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8, 9 తరగతులలో ప్రవేశాలకు నిర్వహించే టిజిసెట్ ప్రవేశ పరీక్షకు డిసెంబర్ 11వ తారీకు నుండి జనవరి 21 తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని గుండాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్ సూచించారు. రూ 100ల రుసుముతో ఆన్లైన్ చేసుకోవాలని ఫిబ్రవరి 22వ తారీకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

## ఫ్లెక్సీల నియంత్రణలో కమిషనర్ అలసత్వం

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీల నియంత్రణలో మున్సిపల్ కమిషనర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో విచ్చల విడిగా ఫ్లెక్సీలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని నిరూపించారు. అదేవిధంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం ముందు అమరవీరుల స్థూపం కనిపించకుండా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం ముందు, విగ్రహం చుట్టు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు,తోరణాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఆ మహనీయుడి విగ్రహం కనిపించకుండా తోరణాలు ఏర్పాటు చేయకూడదనే సోయి కూడా లేకుండా ఫ్లెక్సీలు,తోరణాలు కడుతున్న రాజకీయ పార్టీల వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏవిధమైన ఫ్లెక్సీలు, తోరణాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన యెడల చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రకృతి సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టడం దుర్మార్గం






- కేంద్రం తీరుతో ప్రమాదంలో పర్యావరణం
- ఆపరేషన్ కక్కర్ పేరుతో అదివాసీలపై యుద్ధం
- అడవి బిడ్డల హక్కులను కాలరాస్తే సహించం
- నిర్బంధాలపై ప్రజాతిరుగుబాటు ఉద్యమాలు తప్పవు
- జనవరి 18 ఖమ్మం నగరంలో సీపీఐ శతవసంతాల ముగింపు ఉత్సావాలు
- పార్టీ శాఖల నిర్మాణం, బలోపేతానికి వందేళ్ల ఉత్సవాలు దోహదపడాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని
- పాల్వంచలో సీపీఐ భద్రాద్రి జిల్లా సమావేశం విజయవంతం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజలకోసమా అదాని, అంబానీలాంటి కుబేరులకోసమా తేల్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజాతిరుగుబాటు ఉద్యమాలు తప్పవునీ, మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైనవని, మనుష్యులను హతమార్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేరన్నారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో మనగలమని, ఇదే స్ఫూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జనవరి 18తేదిన ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపోయిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని చెప్పారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా పనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాలు రంగయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, వై ఉదయ భాస్కర్, మున్నా లక్ష్మీ కుమారి, కే సారయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, చంద్రగిరి శ్రీనివాసరావు,వాసిరెడ్డి మురళి, రేసు ఎల్లయ్య, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జీ వీరస్వామి, భూక్య దాసురు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్‌కే ఫహీం, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కలవరం మొదలైంది









- స్థానిక ఎన్నికల్లో నైతిక విజయం మనదే
- రానున్న ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరనుంది
- బిఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్పష్టం చేశారు. శనివారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాలులో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో నైతికంగా మనమే గెలిచామ న్నారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో గులాబీ శ్రేణులు కష్టపడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల గుండెల్లో భయం పట్టుకుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోనని, కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. తెలంగాణ భవన్ ను ఆక్రమించిన వారిని వదిలేది లేదని, రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎవ్వరినీ వదిలేది లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో మరింత బలాన్ని పెంచుకుని కారు వేగం పెంచాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులను గౌరవించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# తాగునీటికి శాశ్వత పరిష్కారం





వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**మణుగూరు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్లోని ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కానుంది. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలకు పూర్తిగా కట్టుబడి చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోనే పూర్తి చేయాలని సూచించారు. భగత్ సింగ్ నగర్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందేలా ఈ వాటర్ ట్యాంక్ ఉపయోగపడుతుందని పేర్కొంటూ, తాగునీటి సమస్యపై ఇకపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీ లేకుండా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వి శ్రీనివాస రావు ,ఏ ఈ కె సత్య, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, మండల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 24, 25న జరిగిన మెడికల్ బోర్డుని మరోసారి నిర్వహించాలి

అందరిని అన్ఫిట్ చేయాలి

మాజీ మంత్రి హరీష్ రావు

సింగరేణి డైరెక్టర్(పా)ను కలిసి వినతి పత్రం అందచేత






**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)–** ఈ ఏడాది నవంబర్ 24, 25 తేదీలలో జరిగిన మెడికల్ బోర్డు ను మరోసారి నిర్వహించి అందర్నీ ఎన్ఫిల్డ్ చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులతో కలిసి తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్( పా)ను కలిసిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. అలాగే మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికీ న్యాయం చేయాలని సింగరేణి డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు ని కోరడం జరిగింది. హరీష్ రావు మాట్లాడుతూ ఎప్పుడో1998లో బందు పెట్టేన తండ్రి కొడుకులు ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15,000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డులు నిర్వహిస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాలని గుర్తు చేశారు. 250 గజాల ఇంటి స్థలం ఇప్పిస్తామని, రూ.30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం మర్చిపోయాను వ్యాఖ్యానించారు. అంతేగాక రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటియుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటు వంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలు రూ.26 వేలు చేయాలి

టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం



**ఇల్లందు ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల పైచిలుకు కాంట్రాక్ట్ కార్మికులు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని, వారికి కనీస వేతనాలను రూ.26వేలు అమలు చేయాలని టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం కోరారు.గత పాలకులు విధానాల వలన కార్మికులకు అరాకొర జీతాలతో జీవించారనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే కొత్త టెండర్ ని ఆహ్వానించి పెరిగిన ధరల కనుగొనంగా కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానాల్లో శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ నిర్వహణలను కాంట్రాక్టర్కు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారనీ, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సర్కులర్ విడుదల చేశారనీ తిక్కునారు. దీని ప్రకారం ప్రతీ కార్మికుడికి నెలకు పిఎఫ్ ఈఎస్ఐలు పోను రూ12,093లు చెల్లించాలని. ఈ ఆదేశాల్ని కొన్ని హాస్పటల్లో మాత్రమే అమలు చేస్తున్నారనీ, చాలా హాస్పిటల్స్ లో ఈ సర్కులర్ను అమలు చేయడం లేదాని ఆరోపించారు. యదేచ్ఛగా కాంట్రాక్టర్లు కేవలం నెలకు 9వేలనుంచి 10వేల లోపే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన వేతన సర్కిలర్ హేతుబద్ధంగా చట్టబద్ధంగా లేదనీ, జీవో నెంబర్ 60 ప్రకారము నెలకు రూ 15,600 వేతనాలలో పిఎఫ్, ఈఎస్ఐ యజమాని కార్మికుడి వాటాలను రెండింటిని కార్మికుడికి చెల్లించే వేతనాలు నుంచే కట్ చేయడం జరుగుతుందనీ అన్నారు. ఇది సరైనది కాదనీ ఇది చట్ట వ్యతిరేకమైనదనీ,ఈ విధంగా రెండు వాటాలను కార్మికుడి వేతనం నుంచే కట్ చేయడం వలన కార్మికుడికి అందే వేతనము అరాకొరగా అందుతుందనీ అన్నారు. ఉన్న వేతనాలే ఏమాత్రం ఈనాటి ధరలకు అనుగుణంగా సరిపోవడం లేదనీ, నిత్యవసర వస్తువులు చదువులు తదితర వాటికి కార్మికులు అప్పులు చేసి జీవనం సాగించే స్థితి దాపురించి ఉందనీ విమర్శించారు. కాబట్టి సహృదయంతో ఆలోచించి ఈసారి నిర్వహించే టెండర్స్ లో కార్మికుడికి కనీస వేతనాలను రూ 26,వేలు ఉండేటట్లు నిర్ధారించాలని మనవి చేశారు.అలాగే రాష్ట్రములో అన్ని హాస్పిటల్స్‌లో ప్రభుత్వ ఆదేశాలు పాటించేటట్లు చూడగలరని కోరుతున్నాననీ అన్నారు.శానిటేషన్, పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ గార్డులకు నెలకు రూ 26 వేల వేతనం ఇవ్వాలని, ఈ ప్రతినిధి బృందంలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిరామయ్య ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె యాకూబ్ షావలి ,రాష్ట్ర నాయకులు ఆర్ మస్తుదన్ రెడ్డి , కొయ్యల శ్రీనివాస్ ,డి శ్రీనివాస్ రావు, పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం : ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవిస్తూ ఐకమత్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి సీనియర్ ఆడిటర్‌గా పదోన్నతి

సింగరేణిలో ఉద్యోగ పదోన్నతి పొందిన" రవి "



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా కేంద్ర గ్రంథాలయం లోని పుస్తకాలను గత కొద్ది సంవత్సరాలుగా చదివిన భూక్య రవి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించారు. అలాగే కొత్తగూడెం లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలోనే అలాగే పుస్తక పఠనం చేస్తూనే ఉన్న భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు. అలాగే ఇటీవల విడుదలైన గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ ఐ పదోన్నతి పొందిన రవిని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కే కరుణకుమారి ఆధ్వర్యంలో ఘన సన్మానాం చేయడం జరిగింది.న్ని ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ రవి లాంటి విజ్ఞానవంతుడు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించారన్నారు. ఇలాంటివారు రాబోయే తరానికి ఆదర్శమని కష్టపడిన వారికి ఫలితం తప్పకుండా ఉంటుందని కార్యదర్శి, చైర్మన్ అభినందించారు.కష్టపడి చదివే వారికి గ్రంథాలయం ఎల్లవేళలా వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని, ఇంకా ఎంతో మంది ఉద్యోగాలు సాధించి రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే కొన్ని వందల మంది గ్రంథాలయాల ద్వారా ఉద్యోగాలు సంపాదించారని,ఇలా ఉద్యోగాలు సంపాదించడం తనకు సంతోషంగా ఉందని కార్యదర్శి చైర్మన్ తెలియజేశారు. గ్రంథ పాలకురాలి ప్రోత్సాహం మరువలేదని ప్రశంసించారు. ఉద్యోగం సాధించిన రవికి గ్రంథాలయం తరపున ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రంథాలపాలకురాలు జి.మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 28, డిసెంబర్, 2025

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రెస్ క్లబ్

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలో మొండికుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అందరికీ సుపరిచితులు మిత్రుడు ఆంధ్రప్రభ రిపోర్టర్ గోవర్ధన



చారి దశదినకర్మల కోసం తమవంతుగా శనివారం వారి కుటుంబానికి అశ్వాపురం సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు క్వింటా బియ్యాన్ని అందజేసారు. చారీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయంతి అశ్వాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డి మహేష్, ఉపాధ్యక్షులు తూము సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వి 5 రెడ్డి, సహాయ కార్యదర్శులు గద్దల ఏడుకొండలు, కేవీరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సోములగూడెం సర్పంచ్ కెలోత్ సునీత

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం సోములగూడెం ఇండిపెండెంట్ సర్పంచ్ గా ఎన్నికైన కెలోత్ సునీత కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జెండా



కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఆళ్ల మురళి, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, నాగేందర్ త్రివేది, చీకటి కార్తీక్, చింతలపూడి రాజ శేఖర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఏలికా వెంకట్ రావు, సోములగూడెం ఉప సర్పంచ్ ఏలికా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

### కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) -** బాధితులకు న్యాయం జరిగేలా ప్రతీ పోలీసు బాధ్యతగా పని చేయాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా కొత్తగూడెం త్రీటౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ డిఎస్పి రెహమాన్‌కు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే






సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 22 నుండి 28 మంది సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన వారం రోజులపాటు జరిగిన 38వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యం. డి జాకీర్ హుస్సేన్,ఏరియా సెక్యూరిటీ అధికారి,ట్రైనింగ్ అధికారి యస్అండ్ పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెంకు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమమన్నారు. అందులో భాగంగా యస్అండ్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని,తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని పేర్కొన్నారు. వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని వివరించారు. అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని తెలిపారు. అయితే మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని వివరించారు. మనం పని చేసే ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించగలమని తెలిపారు. అలాగే మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన జె. రాంబాబు, ఆర్. లక్ష్మణ్ లకు బహుమతి ప్రదానం చేశారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి






### సింగరేణి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### పేరుకుపోయిన సమస్యలపై చర్చించిన ఐఎన్టియుసి సమావేశం

### సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి

### వివరాలు వెల్లడించిన ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కోలరీస్ లో పేరుకుపోయిన సమస్యలు, అలాగే ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు అంశాలపై ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐ ఎన్ టి యు సి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలు,పెండింగ్ అంశాలు, ప్రభుత్వ హామీల అమలుపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సమావేశంలో చర్చించిన అంశాలను వివరించేందుకు ఐఎన్టియుసి ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును సెక్రటేరియట్‌లో కలసి, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ పాల్గొనగా, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుంచి సుమారు 40 మంది యూనియన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారని తెలిపారు. అంతేగాక సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నట్లు వివరించారు. అనంతరం ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి, ప్రస్తుత పరిస్థితులు, సింగరేణి కార్మికుల సమస్యలు, ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించి నట్లు రజక్ వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా కోల్ ఇండియా (సిఐఎల్) ఉద్యోగులు, సింగరేణి అధికారుల మాదిరిగా, సింగరేణి ఉద్యోగులకు కూడా పర్క్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు కల్పించాలని చర్చించినట్లు పేర్కొన్నారు. “ఓన్ యువర్ ఓన్ హౌస్ ” కార్మికుల సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, అలియాస్ / మారుపేర్ల మార్పుకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నాయకులు సూచించినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు (సిఎంబీ) పనితీరులో సంస్కరణలు చేపట్టాలని, ఈ ఏడాది జూలై 31వ తేదీన సిఎంబీ సమీక్ష నిర్వహించి, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని సమావేశం తీర్మానించినట్లు తెలిపారు. రూ .3,700కు పైగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి ఒక్కసారి లోక్ అదాలత్ నిర్వహించాలని సూచించినట్టు తెలిపారు. విజిలెన్స్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, ఉపాధి, భద్రత, ఇంధన భద్రత దృష్ట్యా కొత్త బొగ్గు గనులను ప్రారంభించాలని చర్చించడం జరిగినట్లు తెలిపారు. తొలగించబడిన సింగరేణి కార్మికులకు ఒక్కసారి మానవీయ దృక్పథంతో పునర్నియామకం కల్పించాలని చర్చించామన్నారు. జీవిత భాగస్వామి కేసులు సహా, డిపెండెంట్ ఉద్యోగాలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సదరు అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఐ ఎన్ టి యు సి నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు.

# పూసుకుంట గ్రామాన్ని అన్నీ వసతులతో అభివృద్ధి చేస్తా..

- కొండరెడ్ల కుటుంబాలలో వెలుగులు నింపడమే ప్రధాన లక్ష్యం..
- రూ 30 కోట్లతో రహదారులు అభివృద్ధి..
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు 100% ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తాం..
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..








**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) :** పూసుకుంట గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేసి కొండరెడ్ల గిరిజన కుటుంబాలలో వెలుగుల నింపడమే తన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత, జౌళి, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మారుమూల కొండరెడ్ల గిరిజన గ్రామాలను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం ఆయన శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు చేయూతనిచ్చే దిశలో ఐటిడిఏ ప్రణాళికలను సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవన విధానాన్ని పెంపొందించడం కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, పి ఓ రాహుల్, అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్లను తయారుచేసుకొని శాశ్వత నిర్మాణాలను చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో కొండ రెడ్ల గిరిజన కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లగా జీవిస్తున్న గొత్తి కోయల కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా విద్యా,వైద్యం, వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ద్వారా చేయూతనందించాలని కోరారు. కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ద్వారా ఎన్ని కోట్ల రూపాయల నైనా మంజూరు చేయిస్తానన్నారు. ముఖ్యంగా గ్రామంలో సబ్ సెంటర్, అంగన్వాడీ భవనానికి పాఠశాలకు ప్రహరీ గోడలు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే వ్యవసాయం చేసుకుంటా రైతుల భూముల వివరాలు తెలుసుకోవాలని సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలిపారు. రైతుల పంట పొలాల్లో ఉన్న జామాయిల్ పంటను తీసేసి పామాయిల్ పంటకు శ్రీకారం చుట్టాలని తెలిపారు అంతర్ పంటలుగా కూరగాయలు సాగు చేయాలన్నారు. కొండరెడ్ల కోరిన విధంగానే ఏప్రిల్ నాటికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అన్నారు పామాయిల్ మొక్కలు పెంచుకునే రైతులకు సోలార్ కరెంటు సౌకర్యం కల్పిస్తామని అన్నారు ఈ దిశలోనే 30 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కొండరెడ్ల గిరిజన కుటుంబాలలో ప్రతి వ్యక్తికి నెలకు వెయ్యి రూపాయలు చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి దీనిపై అవగాహన కలిగించాలన్నారు.



## కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇళ్ళను నిర్మించి ఇస్తాం : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు 100% ఇళ్లను నిర్మించి ఇచ్చే బాధ్యతను తాను తీసుకుంటున్నానని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల గ్రామాల అభివృద్ధి కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని ముఖ్యంగా గ్రామాలకు కరెంటు, నీరు, రోడ్లు, వ్యవసాయానికి కావలసిన అన్ని సదుపాయాలు సమకూర్చామన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 11 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టి పూసుకుంట గ్రామంలో ఇప్పటికే 21 మందికి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు నియోజకవర్గంలో ఉన్న గోగుల పుడి, తిరుమల కుంట, గాండ్ల గూడెం, కటుకూరు గ్రామాలలో ఉన్న గిరిజనులకు ఏప్రిల్ నాటికి మిగతా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని అన్నారు ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామాలలో ఎటువంటి సమస్య తలెత్తిన నా దృష్టికి తీసుకురండి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పా టేల్ పేర్కొన్నారు మండల పరిధిలోని పూసుకుంట కొండరెడ్ల గిరిజన గ్రామంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల లో కలెక్టర్ పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను స్థానిక సర్పంచ్ కి తెలియజేసి అలాగే వివిధ శాఖల అధికారులకు ముఖ్యంగా తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ సెక్రటరీ,లు కొండరెడ్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి వారికి కావలసిన మౌలిక వసతులు గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. కొండరెడ్ల భూము లు వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి గ్రామ పంచాయతీలో ప్రదర్శించాలన్నారు. ఈ క్రమం లోనే వారు సాగు చేసే పంటలను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. పట్టుపురుగులు,కోళ్ల పెంపకం, మేకల పెంపకం, లపై దృష్టి సారించి ఆర్థికంగా కుటుంబాలు ఎదగాలని ఆయన కోరారు.

## ఐటీడీఏ ద్వారా కొండ రెడ్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : ఐటిడిఏ పిఓ రాహుల్

మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు ఐటీడీఏ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ పిఓ రాహుల్ శనివారం తెలిపారు మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొండరెడ్ల కుటుంబాలకు రాబోయే తరానికి అన్ని రకాల మౌలిక వసతులను కల్పించి ఆర్థికంగా ఎదగడానికి ఐటీడీ ద్వారా చేయూతనిస్తామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఈ గ్రామస్తులు కోరిన విధంగా బోర్లను వేయించి మోటార్లను అందించామన్నారు. సోలార్ లైట్లు, డ్రిప్పు ఇరిగేషన్లకు సంబంధించిన మిషన్లు అందించామని ఆయన తెలిపారు. అన్ని విధాల గిరిజనులకు ఐటిడిఏ తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి





టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

సీతంపేట బంజర సర్పంచ్ గుగులోత్ జానకిరాం ప్రమాణ స్వీకారం

**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) –** సీతంపేటబంజర గ్రామంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కోరారు. పంచాయతీ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన సీతంపేట బంజర సర్పంచ్ గా గుగులోత్ జానకిరాం ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అనంతరం సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ సొసైటీ చైర్మన్ మండే వీరహనుంతరావు, మాజీ ఏ.ఎం.సి చైర్మన్ రాంబాబు, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్, యువజన నాయకులు కోటేష్ నాయక్ , గాంధీ, కాంగ్రెస్ నాయకులు నెహ్రూ నాయక్, రేఖ్యా నాయక్, సామ్యా నాయక్, వశ్యా నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దశ,దిన కర్మలకు ఆర్థిక సహాయం అందజేసిన దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయుడు, జిల్లేపల్లి గోవర్ధనా చారీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు చారీ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దశదినకర్మలకు రూ 10వేలను సహాయాన్ని అందజేసారు. అనంతరం అయన మాట్లాడుతూ గోవర్ధనా చారీ అకాల మృతి కలచి వేసింది అన్నారు. ఆయనతో తనకు గత రెండున్నర దశాబ్దులుగా సన్నిహితం ఉందన్నారు.ఓ పత్రికా విలేకరిగా సమాజంలోని పలు అంశాలను తన కలం ద్వారా పరిష్కరించిన ఘనత ఆయనకు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గద్దల నాగేశ్వరరావు, శివ కామేశ్వరి గ్రూప్స సిబ్బంది దాసు, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం...



-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
-12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
-8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
-నేలకొండపల్లి మండలం అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**






ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు. 13 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరపున ఆర్టీసీ సంస్థకు 8 వేల 600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలని లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి మౌళిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి కోసం విద్యుత్ శాఖ తరపున చాలా వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారుల కు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని, వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా పున:రుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సుపరిపాలన అందించే దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాధ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











# రాష్ట్రంలోనే జర్నలిస్టులకు అత్యధిక ప్రయోజనాలు

-కొత్త జీఓలో ఏమైనా మార్పులు అవసరమైతే సరిచేస్తాం
- ఫీల్డ్, డెస్క్ మీడియాలకు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష ఉండదు,-అందరికీ సమాన సౌకర్యాలు కల్పిస్తాం..
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతికి మంత్రి పొంగులేటి హామీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

దేశంలోనే మరే రాష్ట్రంలో లేని విధంగా జర్నలిస్టులకు అత్యధిక ప్రయోజనాలు కల్పించే రాష్ట్రం మనదేనని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రభుత్వం జారీ చేసిన 252 జీఓను సవరించాలని కోరుతూ ఖమ్మంరూరల్ మండలం తరుణిహాట్‌లో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జర్నలిస్ట్ సంఘం నేతలతో మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓలో ఎక్కడైనా పొరపాట్లు ఉన్నా, మార్పులు అవసరమనిపించినా వెనుకడుగు వేయకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఫీల్డ్ మీడియా వారికి, డెస్క్‌కు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష, తేడా ఉండదని స్పష్టం చేశారు. డెస్క్ కార్డులున్న వారికి కూడా మీడియా కార్డులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయంలో జర్నలిస్టుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సానుకూలంగా నిర్ణయం తీసు%వీ%లంంటామని తెలిపారు. పెద్ద పత్రికలకు అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపు తగ్గిందని చెబుతున్నారని దానిని కూడా పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, నేతలు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, వనం నాగయ్య, ఎం . ఉపేందర్,హరీష్‌రాజు, గుద్దేటి రమేష్,, పాలేరు నియోజవర్గ ఇంచార్జి ఉపేందర్, వెంకన్న తదితరులున్నారు.





# యడవల్లి రాంరెడ్డికి నివాళ్లు





## - పెద్ద కర్మకు హాజరైన వేలాధి మంది జనం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రాంరెడ్డికి వేలాధి మంది ప్రజానికం కన్నీటినివాళు ను అర్పించారు. గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో యడవల్లి రాంరెడ్డి చనిపోగా, శనివారం తన నివాసం వద్ద పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల పరిసర ప్రాంతాల ప్రజలు వేలాధి మంది హాజరైయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. యడవల్లి రాంరెడ్డి పార్టీ కోసం, గ్రామం కోసం, ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక రాంరెడ్డి కుటుంబ సభ్యులు కన్నీటిపర్వంతమైయ్యారు.

### నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

కాంగ్రెస్ పార్టీ నేత యడవల్లి రాంరెడ్డి పెద్ద కర్మకు హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. చిన్న నాటి స్నేహితుడైన యడవల్లి రాంరెడ్డిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య యాది చేసుకుని కన్నీటిపర్వంతమైయ్యారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన చేసిన సేవలను మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అనంతరం రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓదార్చారు. రాంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని అకాంక్షించారు. రాంరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసీఫ్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జర్పుల బాలాజీ, బాలక్రిష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యడవల్లి రాంరెడ్డి పెద్ద కర్మకు కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, సీడీసీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, వెంకట్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, మట్టె గురవయ్య, కాంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశరామ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఓదార్చారు. అండగా ఉంటామని హామినిచ్చారు.

# బిజెపి వార్డు నెంబర్లకు ఘనంగా సన్మానం....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

చింతకాని మండల కేంద్రంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయ ంలో బిజెపి సహకారంతో పలు గ్రామాలలో విజయం సాధించిన వార్డు మెంబర్లను పార్టీ ఆధ్వర్యంలో అపార్టీ మండల అధ్యక్షుడు కొండ గోపి ఘనంగా సన్మానించారు .ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో వార్డు నెంబర్లు గా గెలిచినటువంటి కోమట్ల గూడెం 9వ వార్డు పల్లపు పెద్దిరాజు లచ్చగూడెం గ్రామంలో 7వ వార్డుగా గెలిచిన చింతాల కృష్ణ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆవులూరి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, సీనియర్ నాయకులు కొరిపెల్లి శ్రీను, చెన్నూరి నాగాచారి,బూత్ అధ్యక్షులు ముత్త అంజన సిద్ధార్థ,వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, దొడ్డ రామకృష్ణ, దొడ్డ శ్రీనివాస్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా ముదిగొండ మండలంలో సేవా కార్యక్రమాలు

**-ప్రేమ సందేశంతో క్రిస్మస్ వేడుకలు**
**-చర్చిలకు కేకులు, గిఫ్ట్ అందజేసిన తోటమల్ల సుకుమార్**
**-కానుకల్లో పెద్ద ప్రేమ: తోటమల్ల సుకుమార్ సేవా కార్యక్రమం**





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తోటమల్ల సుకుమార్ మరియు తోటమల్ల రామేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఉన్న ప్రార్థనా మందిరాలలో కేకులు మరియు వివిధ రకాల గిఫ్ట్ అందజేసి క్రైస్తవ సోదర సోదరీమణుల హృదయాలను హర్షింపజేశారు. ఈ సేవా కార్యక్రమం గ్రామాల్లో పండుగ ఆనందాన్ని మరింత పెంచి, ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు పూయించింది. చలికాలం వేళ ఉదయం నుంచే చర్చిల పరిసరాలు దీపాల వెలుగులతో, క్రిస్మస్ అలంకరణలతో మెరిసిపోయాయి. అటువంటి పవిత్ర వాతావరణంలో తోటమల్ల సుకుమార్ చర్చిలకు చేరుకుని పాస్టర్లకు కేకులు, గిఫ్ట్ అందజేస్తూ ప్రేమతో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు ఆనందంగా చప్పట్లు కొట్టగా, పెద్దలు హర్షంతో ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ "క్రిస్మస్ అంటే పేదల కోసం పుట్టిన యేసు ప్రభువు సందేశం. ఆయన చెప్పిన ప్రేమ, కరుణ, త్యాగం అనే మార్గాన్ని మనం అనుసరించాలి. ఎవరి మతం ఏదైనా సరే ౹ మనమంతా మనుషులం. ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన పండుగ" అని భావోద్వేగంగా తెలిపారు. పాస్టర్లు మాట్లాడుతూ ౹ "ఈ రోజుల్లో ఇలాంటి మనస్ఫూర్తి సేవా కార్యక్రమాలు చాలా అరుదు. పండుగ రోజున మమ్మల్ని గుర్తు చేసుకుని మా చర్చిలకు రావడం, మా పిల్లలకు ఆనందం పంచడం మా హృదయాలను కదిలించింది" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ మహిళలు, యువత, వృద్ధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కొందరు పిల్లలు, వృద్ధులు, తోటమల్ల సుకుమార్ తో ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కేవలం కేకులు, గిఫ్ట్ పంపిణీ మాత్రమే కాకుండా ౹ హృదయాలను కలిపిన ఒక మధురమైన క్షణంగా గ్రామస్తుల జ్ఞాపకాల్లో నిలిచిపోయింది. గోకినేపల్లి, ముదిగొండ గ్రామాల్లో ఈ రోజు పండుగ కేవలం చర్చిల గోడల మధ్యే కాకుండా, ప్రతి ఇంటి హృదయంలోకి ప్రవేశించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రేమ, ఐక్యత, మానవత్వం అనే విలువలు మరింత బలపడిన రోజు గా ఈ క్రిస్మస్‌ను వారు గుర్తు చేసుకుంటామని అన్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా తోటమల్ల సుకుమార్ మరోసారి తనలోని మానవీయతను చాటుతూ, సమాజానికి ప్రేమతో కూడిన మార్గాన్ని చూపారని గ్రామ ప్రజలు కొనియాడారు.

# ముస్తఫానగర్లో వైన్ షాపును తొలగించాలని ధర్నా




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం ముస్తఫానగర్ నివాస ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, అబ్కారీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం అఖిలపక్ష నాయకులు, స్థానికులు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. పబ్లిక్ ప్లేస్లో వైన్షాపు ఉండటం వల్ల మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం దుకాణం వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందని తక్షణమే అక్కడినుంచి తొలగించి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిఘాను బలోపేతం చేయాలి

**-ఏ సి పి వసుంధర యాదవ్.**

**- సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏ సి పి వసుంధర.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

శనివారం స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ను ఏ సీ పీ వసుంధర యాదవ్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో ఆమె అన్ని స్టేషన్ రికార్డులను పరిశీలించి స్వాధీనం చేసుకున్న వాహనాలను ధృవీకరించారు మరియు సీ సి ఎన్ టి ఎస్ 2.0, ఈ-సమన్స్, టీ ఎస్ కాప్స్ లను కఠినంగా ఉపయోగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆమె పెండింగ్‌లో ఉన్న ఎఫ్ ఐ ఆర్ లను పరిశీలించి చురుకైన పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని, రౌడీ అంశాలు మరియు హిస్టరీ-షీటర్లపై నిఘా ఉంచాలని బృందాన్ని ఆదేశించారు. సమర్థవంతమైన క్షేత్ర పర్యవేక్షణ కోసం కానిస్టేబుళ్లను గ్రామ పోలీసు అధికారులు గా నియమించాలని ఆమె ఎస్ హెచ్ ఓ ని ఆదేశించారు. స్థానిక నిఘాను బలోపేతం చేయడానికి సీ సీ కెమెరాల ఏర్పాటు కోసం కమ్యూనిటీ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాలని ఏ సీ పి సిబ్బందిని ఆదేశించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆమె నొక్కి చెప్పారు. తరువాత, ఆమె పోలీస్ స్టేషన్ పరిమితులను సందర్శించి దానిని పూర్తిగా తనిఖీ చేశారు .

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...



-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి

-రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

-ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదైనా పురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రముఖ రచయిత్రి 'ఓల్గా'కు పౌర సన్మానం

## -స్వేచ్ఛావరణం నిర్వాహకురాలు సుమతి



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

నేడు ఆదివారం ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సాహితీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేచ్ఛావరణం నిర్వాహకురాలు సుమతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరిస్తారని, ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఇప్పటికే ఓల్గా రచనలపై పలు కాలేజీల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని, మధ్యాహ్నం సెషన్‌లో విజేతలకు బహుమతులు అందచేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపార్స. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం

## :- ఎస్సై పుప్పాల రామారావు



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-** వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీలోని పదో వార్డు గండగలపాడులోని ప్రేమ జ్యోతి ప్రేయర్ హాల్ లో హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుందని ఈ చలి తీవ్రత నుండి వృద్ధులకు కాపాడుకోవడం కోసం దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సమాజంలోని అవసరమైన వర్గాల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, అవి సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

మనం డబ్బుతో మాత్రమే జీవించడం కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మన తర్వాత కూడా ప్రజల హృదయాల్లో జీవించగలమని ఆయన పేర్కొన్నారు. అనంతరం హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పంతగాని నానయ్య, పంతగాని ప్రసాద్ లను ప్రేమ జ్యోతి ప్రేయర్ హాల్ పాస్టర్ ఏసుదాస్ తో పాటు సంఘం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కృష్ణ, కిన్నెర వీరయ్య,పూర్ణ కంటి రామారావు తో పాటు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలం నందు పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు..



**రఘునాథపాలెం- సూర్య మేజర్ న్యూస్...**

రఘునాథపాలెం మండలం పుటాని తండా బీఆర్ఎస్ నాయకులు బానోతు బాలాజీ గారి మాతృమూర్తి బానోతు రంగి గారు ఇటీవల మృతి చెందారు.ఈరోజు వారి దశదిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.బద్యతండా గ్రామంలో షేక్ మదార్ బీ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు.మదార్ బీ గారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు కూరాకుల వలరాజు,దండా జ్యోతి రెడ్డి, సర్పంచ్ నునావత్ పెంట్యా,మూర్తి,మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్,బుజ్జి బాలాజీ,వైస్ సర్పంచ్ శంకర్,రవి, మాజీ వైస్ సర్పంచ్ బాలాజీ నాయకులు కోక్య,సూర్య,రామ, దేవా,జామ్లా,శివాలాల్,సునీల్, రాంబాబు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు మధిర మున్సిపాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నా డిప్యూటీ సీఎం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ రోజు ఉదయం 11 గంటలకు మధిరలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మధిర మున్సిపల్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

# పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో గాడి తప్పింది

**-ధనిక రాష్ట్రం ను అప్పుల పాలు చేసిన గత పాలకులు**

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో 75 శాతం ఫలితాలు అందించారు.అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వం కు రెండు కళ్లు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి పదేళ్ల పాటు తెలంగాణ లో కేసీఆర్ పాలన మొత్తం గాడి తప్పిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని అనంతనగర్ లో రూ. 2.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబేస్టేషన్ ను రూ. 1.75 కోట్ల తో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్టేషన్ కు శనివారం రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల పాలు చేశారని చెప్పారు.ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేశారని అన్నారు. రాష్ట్రంలో నిరంతరం విద్యుత్ అందించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉత్త విదితులు 65% అందిస్తున్నట్లు తెలిపారు. పనికి రాస్తాను తాకట్టుపెట్టి 8.50 కోట్ల అప్పు చేశారని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు 500 బోనస్ ను అందిస్తున్నట్లు తెలిపారు. 96 లక్షల మందికి 13.500 కోట్ల తో సన్న బియ్యం ను అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం 8.600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. కోటి మంది మహిళలకు చిరలు అందించినట్లు తెలిపారు. కెసిఆర్ హాయంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని పరిస్థితి అన్నారు. 4.55 లక్షల ఇందిరమ్మ ఇండ్లకు 22.500 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈవారం గడ్డిదాలు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం పేదలకు ప్రతి పైసా ను ఖర్చు చేసేందుకు ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి సంక్షేమం...రెండు కళ్ళు లాంటివని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.దోపిడీ సంక్షేమ కోసం ఇద్దరమ్మా ప్రభుత్వంకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% ఫలితాలు అందించారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటుందని తెలిపారు.దొరల పాలన కు ఇందిరమ్మ పాలనకు మొన్నటి పంచాయతీ ఫలితాలే నిదర్శనం అన్నారు. ఉచిత విద్యుత్ సన్న బియ్యం తో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పైసా పేదోడి సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్,టి జి డిసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కోడలి గోవిందరావు,శాఖమూరి రమేష్,బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని,తిగుళ్ల భవాని, పెంటమళ్ళ పుల్లమ్మ,గరిడేపల్లి రామారావు,కడియాల నరేష్,పాకనాటి కన్నా రెడ్డి, కొమ్మినేని విజయబాబు, చెరుకుపల్లి వెంకటమ్మ, చెరుకుపల్లి రాజేష్,కుమ్మరి నాగమణి, కొత్తపల్లి వీరమ్మ,అనం వెంకట్ రెడ్డి, మేకల అర్జున్,పాకనాటి సంగీత,తోట సురేష్, చలపతి,మందడి నాగ శ్రీను,ఉల్లోజి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు

**-అధికారులను సన్మానించిన ఎడవెల్లి లక్ష్మీపురం సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శంకర్**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**

ముదిగొండ మండల పరిధిలోని ఎడవెల్లి లక్ష్మీపురం గ్రామ నూతన సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శంకర్ శనివారం ఉదయం మండలంలోని పలు శాఖల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. వారికి స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా, డిప్యూటీ తహసిల్దార్ కె. లక్ష్మీలను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంబంధిత శాఖల సిబ్బందిని కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో సహకరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ శాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ), ఐకెపి కార్యాలయం, పోలీస్, విద్యుత్ శాఖ, తదితర శాఖల అధికారులను కూడా కలిసి అభివాదం చేశారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తామని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాట్మన్ టోర్నమెంట్ ప్రారంభం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాట్మన్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంబమైంది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి వై ఎస్ ఓ శ్రీ సునీల్ రెడ్డి , ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మన్ అసోసియేషన్ అధ్యక్షులు వేజల్ల సురేష్ , తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ , బాల్ బ్యాట్మన్ మాజీ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ విజయ ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు . తెలుగు రెండు రాష్ట్రాల నుండి 24 టీములు మరియు 40 మంది జాతీయ సాయి క్రీడాకారులు అలాగే స్టార్ ఆఫ్ ఇండియా లు పాల్గొన్నారు . టోర్నమెంట్ అత్యంత రమణియంగా జరిగింది . సుమారు రెండు వందల మంది క్రీడాకారులు చుట్టుపక్కల జిల్లాల నుండి క్రీడాభిమానులు వందల సంఖ్యలో హాజరయ్యారు . ఫెడ్లైట్ లో కూడా మ్యాచెస్ జరిగాయి . ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి , కో కన్వీనర్ టి రామచంద్రరాజు , ఆర్గనైజర్ పులి మధు , విజయ్ కుమార్ , ఎర్రగట్టు స్వామి , పని భూషణ్ చారి , తిరుపతిరెడ్డి పాల్గొన్నారు .

## రబీ పంట బోనస్ పై రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుంది

**:- మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్**



**వైరా రూరల్( సూర్య న్యూస్ ):-**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రబీ పంట బోనస్ ఇవ్వడంలో కాలయాపన చేస్తుందని ఖమ్మం జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సన్న వడ్ల బోనస్ ఇంతవరకు అందలేదని దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు రబీ పంట బోనస్ ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అధిక వడ్డీలు కట్టుకుంటూ పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సీజన్లో రవి పంటకు బోనస్ వేయకపోగా రైతులకు ధాన్యంలో నాణ్యత లేదని అనధికారికంగా కంటాకు 5 నుంచి పది కేజీల వరకు తరుగు తీయడం వలన రైతులకు సుమారు 150 నుంచి 200 రూపాయల నష్టం జరిగి ములుగేనాకపై తాటికాయ పడ్డట్టు అయిందని అన్నారు .దీంతో రబి పంట పై రైతులకు రావలసిన బోనస్ పై రైతులు అధైర్య పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు రావలసిన బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## చర్మకారుడు కొమ్ము బాబు మృతి

**- నివాళులర్పించిన స్థానిక పట్టణ నాయకులు**



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఇందిర కాలనీకి చెందిన చర్మకారుడు కొమ్ము బాబు(54) శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక పట్టణ మున్సిపాలిటీ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు కట్ల రంగారావు,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుమారుడు రవికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




# వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**– రూ. 45 కోట్లతో సమీకృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ్ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇల్లు నిర్మించుకునే వారు పునాది దశ నుంచి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అంచెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడక్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమారు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కేవలం 8 నుండి 9 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ



ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలను మాతా శిశు కేంద్రానికి తరలింపు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలంలోని గర్భిణీ స్త్రీలను నెలవారి పరీక్షల నిమిత్తం 102 అమ్మఒడి వాహనంలో ఖమ్మం ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి శనివారం తరలించారు. ఖమ్మం జిల్లా 108 అంబులెన్స్, 102అమ్మ ఒడి, 1962పశు సంచార వాహనం, పీహెచ్ఎస్ పార్థివ వాహనం వాహనాల జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్. నజీరుద్దీన్ పర్యవేక్షణలో కల్లూరు, పెనుబల్లి మండలాలలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీని ప్రెగ్నెన్సీ అయినప్పటినుండి ప్రసవం అనంతరం మరల ఇంటికి వచ్చేవరకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించారు. ప్రతివారం ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, పల్లె దవాఖానాల్లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో, ఏరియా హాస్పిటల్ లో, జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నడిపిస్తున్న ఈ సేవలను ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# పి.ఎ.సి.ఎస్, డిసిసిబిలకు నామినేట్ వద్దు - ఎన్నికలే ముద్దు

**–రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి**

**–తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు**



**వైరా సూర్య ఆర్సి ః** వైరా:–ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పి.ఎ.సిఎస్)మరియు జిల్లా కేంద్ర సహకార సంస్థలకు ( డిసిసిబి )పాలక మండలి నామినేట్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సభ్యులు కు ఎన్నికల నిర్వహించడం ద్వారా పాలకవర్గం ఎన్నిక చేయాలి అని, రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా విశాల పరపతి సంఘం ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ రైతు ప్రతినిధులు కాకుండా రాజకీయ కార్యకర్తలను నామినేట్ చేసి సహకార వ్యవస్థను నాశనం చేసే విధానం వద్దు అని రాంబాబు, చలపతిరావు అన్నారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయకపోవడం, యూరియా సరఫరా లో ప్రభుత్వం పట్ల రైతులు వ్యతిరేక భావం తో ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి దారిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను నామినేట్ సభ్యులు ద్వారా కబంధ హస్తాల్లో కి తీసుకు రావాలి ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. రైతుల షేర్ క్యాపిటల్ తో పాటు ప్రభుత్వ సహకారంతో దశాబ్దాల నుంచి రైతులకు రుణాలు, విత్తనాలు,ఎరువులు అందించడం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల పాత్ర గణనీయంగా ఉంది అని అలాంటి వ్యవస్థ లో నామినేట్ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తొలిగించాలని, అధిక వర్షాలతో ప్రకృతి మూలం గా రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, నాయకులు కరుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, కోడూరి సత్యనారాయణ, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు, గొల్లపూడి వెంకటేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్, మాడపాటి, రాజేష్, నూకల వెంకటేశ్వరరావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# మేడా శంకరయ్య - సుశీలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్ల వితరణ



**వైరా రూరల్(సూర్య న్యూస్):–** మండలంలోని విప్పలమడక మేడా శంకరయ్య – సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 75 వేల విలువ చేసే 100 వాట్స్ ఎల్ఈడి బల్బులను శనివారం వితరణగా అందించారు. విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి, గ్రామ కార్యదర్శి ధనమ్మలకు 50 ఎల్ఈడి లైట్లను శంకరయ్య సుశీలమ్మ కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమీమా చక్రపాణి మాట్లాడుతూ మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో విప్పల మడక గ్రామ అభివృద్ధికి ఈ ట్రస్టు మరింత కృషి చేస్తుందని ఆకాంక్షించారు. విప్పలమడక గ్రామానికి వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ ను అందించేందుకు ఆ క్లబ్ ప్రతినిధులు అంగీకరించారని చెప్పారు. రెండు రోజుల్లో ఎల్ఈడి లైట్లను గ్రామంలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ కొల్లికొండ వీరబాద్రం, గోను కృష్ణయ్య, మేడా సంపత్, మేడా సూర్యనారాయణ, రుద్రాక్షల రాంబాబు, వీరపనేని తిరుపతయ్య, మోతుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని: బహుజన జెఏసి డిమాండ్ నిరసన



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** ఎస్సీ , ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఉపసంహరించుకోవాలని , ఎస్సీ , ఎస్టీ చట్టం స్ఫూర్తిని కాపాడి , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ( తెలంగాణ ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నినాదాలు చేస్తూ , ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గుంతేటి వీరభద్రం , అడ్వకేట్ నేరెళ్ల శ్రీనివాస్ , కో వి కన్వీనర్ నకరికంటి సంజీవరావు , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ షేక్. నజీమా లు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించకుండా గూడె లను, తండాలను అభివృద్ధి చేయాలని , ఈ నిధులను సకాలంలో ఖర్చు పెట్టాలని , లేని పక్షంలో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా మంజూరు చేసిన కొట్లాది రూపాయల నిధులు మరిగిపోతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల అంబేద్కర్ భవనం శిథిలావస్థచేరుకుందని , దీనిని తొలగించి అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ , కమిటీ హాల్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అధికారుల ఉదాసీనత ,నిర్లక్ష్య వైఖరి మురళి , నకరికంటి సంజీవరావు కేసుల విషయంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి , సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తల పెడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరితగతి గా కాలా పరిమితి దాటిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి శ్రీను ( మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ), కామ ప్రభాకర్, పడిగ పల్లి నాగేశ్వరరావు, నారుమళ్ళ వెంకటేశ్వర్లు, వీరన్న నాయక్ ,శ్రీనివాస్ ,చింతల వెంకటేశ్వర్లు ,కుక్కల రాములు ,జి . అర్జునరావు ,నాగేందర్ కుమార్ ,జ్యోతి ,లక్ష్మి ,కృష్ణవేణి, స్పందన, శ్రీదేవి, షరీఫా, సరోజిని, లత , సుధ , కోమలి, స్వాతి, తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ యాజమాన్యం ముసుగులో బెల్ట్ షాపులు..

## -యదేచికంగా నడుస్తున్న మద్యం షాపులు..

## - సింగరేణిలో బెల్ట్ షాపులో 30 ఫుల్ బాటిల్స్ స్వాధీనం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి డిసెంబర్ ) సింగరేణి మండలం కేంద్రంలో గలకొనసాగుతున్న ఒక్క వైన్ షాప్ ముసుగులో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. భాగ్యనగర్ తండా గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 30 ఫుల్ బాటిల్స్ మద్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.వైన్ షాప్‌కు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, గ్రామాలు,గ్రామలు,తండాల కేంద్రంగా చేసుకుని బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు.లైసెన్స్ నిబంధనలను తుంగలో తొక్కుతూ.. అధికారుల కమిషన్లు.. ఏ బెల్ట్ షాపు చూసినా మద్యం ఏరులై పారుతుంది.అధికారుల తప్పిదం. అధికారుల లంచగొండితనం తెచ్చి మీరు పోయిందని ప్రజలనుకుంటున్నారు. అక్రమ వ్యాపారం నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయ నష్టం వాటిల్లుతున్నట్లు సమాచారం.స్థానికుల ఫిర్యాదుల మేరకే అధికారులు దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.అయితే ఇంతకాలంగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నా సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా యువత తప్పుదారిలో పడుతున్నారని, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి దాడులు చేసి మళ్లీ మౌనం వహిస్తే అక్రమాలు ఆగవని, లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వైన్ షాప్ ముసుగులో బెల్ట్ షాపులు నడుపుతున్న యాజమాన్యాలపై గట్టి చర్యలు తీసుకుంటారా? లేక మళ్లీ ఇదంతా కాలగర్భంలో కలిసిపోతుందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# పోస్టల్ ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిశంబర్27) సింగరేణి గ్రామంలో ఈనెల 29, 30,31 తేదిలలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) తెలిపారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ..పిల్లలకు కొత్త ఆధార్,ఆధార్ కార్డులో మార్పులు, సెల్ నెంబర్ నమోదు, బయోమెట్రిక్ ఆఫ్‌డెట్ వంటి పనులు చేసుకోవచ్చున్నారు.నిత్యజీవితంలో ఆధార్ కార్డు అవశ్యకత ఎంతో ఉందని దానిలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేసుకోవాలని కోరారు.

# డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం..

## - డీజేఎఫ్ టీ నేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

## - టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో వినతి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్ లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలను డీజేఎఫ్ టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్ రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు యాస లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# సాంస్కృతిక, సామాజిక విలువలను పెంపొందించాలి

## -దేశ మౌలిక సంస్కృతిపై దాడి జరుగుతుంది

## -ఇస్కఫ్ కన్వెన్షన్లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారతదేశ సంస్కృతి సామాజిక విలువలను పెంపొందించడానికి మేధావులు, కళాకారులు పాటుపడాలని హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం టిటిడిసి భవన్లో జరిగిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరర్ కో ఆపరేషన్ -అండ్ ఫ్రెండ్షిప్ (ఇస్కఫ్) పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కన్వెన్షన్లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు ముఖ్య -అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యంత విలువైందని దానిని -పరిరక్షించుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. భారతదేశం మతాలు, కులాలు, భాషలు, కళలకు నిలయమన్నారు. సోదర భావం, -పరస్పర సహకారం భారత సమాజంలో విడదీయరాని బంధమన్నారు. భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు, సమైక్యతకు కవచమన్నారు. ఇటీవల దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద విచ్ఛిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ముఖ్య సాంప్రదాయంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం మిడి మిడి జ్ఞానంతో కొందరు మా మతమే గొప్ప అంటూ ఇతర మతాలపై -దాడులు చేయడం, బోధనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు పౌరులు మతాల కోసం కొట్టుకుంటుంటే పాలకులు దేశ సంపదను -విదేశాలకు తరలించే పనిలో పడ్డారన్నారు. పేదరిక నిర్మూలన చేశామని పాలకులు చెబుతున్నప్పటికీ దేశంలో 80 కోట్ల మంది రేషన్కార్డు కలిగి ఉన్నారంటే దాని అర్థం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు కొండపర్తి శ్రీనివాసరావు, -విజయలక్ష్మి, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా కళాకారులు పమ్మి రవి, సీనియర్ న్యాయవాది పారుపల్లి అమర్చంద్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బత్తుల నర్సింహారావు, మహిళా ప్రాంగణం మాజీ కో ఆర్డినేటర్ నాగసరస్వతి, నగర ప్రముఖులు సాధిక్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర -రామ్మూర్తి, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.